RNI NO : APTEL/2013/54450

**నగరనిజం**
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 371 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 30 ఆదివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 371 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 30 ఆదివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad




ఎ.యాకయ్య
అధ్యక్షులు

## KUKATPALLY UMMADI PRESS CLUB
(Regd.No. 251/2025)

## ఉగాది శుభాకాంక్షలు

ఈ నూతన తెలుగు సంవత్సరంలో సకల సౌభాగ్యాలతో, ఆయురోగ్యాలతో అందరూ ఉండాలని కోరుకుంటూ.....ప్రజలకు, అధికారులకు, నాయకులకు, జర్నలిస్టు మిత్రులందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు.



పి.వి.నాగరాజు
గౌ॥అధ్యక్షులు



బి.కిషోర్‌చారి
అడ్వయిజర్



వద్ల మధుసూదన్ చారి
అడ్వయిజర్



సి.యం.కళ్యాణ్
కోఆర్డినేటర్



డి. సురేష్
జనరల్ సెక్రటరీ



పుట్టి నగేష్
కోశాధికారి



ధనుంజయచారి
ఉపాధ్యక్షులు



నాగుల అంజిబాబు
జాయింట్ సెక్రటరీ



వి.సుజాత
జాయింట్ సెక్రటరీ



యం. లక్ష్మి
ఆర్గనైజింగ్ సెక్రటరీ



బి.దుర్గాప్రసాద్
మీడియా కన్వీనర్



కె. రంజిత్
కల్చరల్ సెక్రటరీ



శంకర్
ఇ.సి.మెంబర్



మహేందర్
ఇ.సి.మెంబర్



రవీందర్ రెడ్డి
ఇ.సి.మెంబర్



చంద్రశేఖర్
ఇ.సి.మెంబర్

ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ : కె. నరసింహారావు, వినీల్ గౌడ్, శ్రీధర్, ప్రభాకర్ రెడ్డి.

కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.

**కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్‌క్లబ్** (ర.నెం.251/2025)
కూకట్‌పల్లి

# అనాజ్‌పూర్ యాదవ సంఘం ప్రతినిధుల భేటీ

# సమస్యల పరిష్కారానికి శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి హామీ



అనాజ్‌పూర్ / నగర నిజం : అనాజ్‌పూర్ గ్రామం యాదవ సంఘం కుటుంబ సభ్యులు శనివారం ఉదయం ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరాసాగర్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లన్న గుడి ముందు ఇబ్బంది కలిగిస్తున్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని, అలాగే నిర్మాణంలో ఉన్న యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేయాలని శాసనసభ్యుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి విద్యుత్ శాఖ డీఈ నరేష్‌ను ఫోన్‌లో సంప్రదించి సమస్య పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులను మంజూరు చేయాలని డీఈ అబ్బాస్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అనాజ్‌పూర్ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# జయ హెూమ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

## "సీనియర్ జర్నలిస్టు అరుణ్ కుమార్ త్యాగి ఆధ్వర్యంలో".





జవహర్ నగర్ నగర నిజం. మార్చ్ 29: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ జర్నలిస్ట్ సత్యకామ్ న్యూస్ ఛానల్ ఎండి ఏకే అరుణ్ కుమార్ త్యాగి ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ ప్రాంతంలోని క్లాక్ టవర్ దగ్గర, గాంధీ హాస్పిటల్ సమీపాన పేదలకు అన్నదానాన్ని నిర్వహించిన జయ హెూమ్స్ ఫర్ గర్ల్ చైల్డ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పేద ప్రజలకు ప్రయాణికులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరైన సీనియర్ జర్నలిస్టు అరుణ్ కుమార్ త్యాగి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పేదలు ప్రయాణికులు, వృద్ధులు తదితరులు, గాంధీ ధావకాన దగ్గర పేద ప్రజలు తమ వైద్యం కోసం హాస్పిటల్ కు వచ్చి రోడ్లమీద ఉంటూ తమ దగ్గర బంధువులను దావకానకు తీసుకువచ్చి వైద్యం చేయిస్తున్నారని, రోగుల సహాయకులకు ఈ అన్నదానం ఎంతగానో ఉపయోగపడుతుందని అరుణ్ కుమార్ త్యాగి తెలిపారు. పేదలకు సేవ చేస్తేనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని, సేవే దైవమని, అది మనిషికి ప్రాణం అని అన్నారు. నిత్యం ఎంతోమంది పేదలు సికింద్రాబాద్ క్లాక్ టవర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారు పస్తులతో జీవిస్తున్నారని పేదరికంతో దైన్య పరిస్థితులు అనుభవిస్తూ జీవచ్ఛ ల్లా క్లాక్ టవర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారి కోసం ఈ అన్నదానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పేదల్లోనే ఆ దేవుడు కనిపిస్తున్నాడని, పేదలకు అనాధలకు సేవ చేయడమే తన లక్ష్యమని జయ హెూమ్ ఫర్ గర్ల్ చైల్డ్ సంస్థ ఉద్దేశం ఇదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలో ఘనంగా ఉగాది రంజాన్, వేడుకలు

- సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ
- అలరించిన విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- సర్వ మతాల సారం ఒక్కటే
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి








వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 29 నగర నిజం : పాఠశాలలో ఘనంగా ముందస్తుగా ఉగాది రంజాన్ పర్వదిన పండుగలను పురస్కరించుకొని శనివారం నాడు పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతి, సాంప్రదాయాల్లో పండుగలు ఒక భాగమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అన్నారు. ముందుగా విద్యార్థులకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది,రంజా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు .పండగలను పురస్కరించుకొని ఉషారాణి మాట్లాడుతూ ప్రకృతిలోని మార్పులకు అనుగుణంగా తెలుగు నెలలు ఏర్పడ్డాయని, తిధి వార, నక్షత్రాల, గురించి విపులంగా అవగాహన కల్పించారు. ఋతువులకు అనుగుణంగా మన జీవన విధానం కొనసాగుతుందన్నారు. ఉగాది తెలుగు లోగిళ్ళలో నవ కాంతులను నింపుతుందని చెప్పారు. ఉగాది అంటే షడ్రుచుల సమ్మేలమని , కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని, కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దని, జీవితమంటే తీపి చేదుల కలయిక అని, అన్నిటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో ముస్లిం హిందూ పిల్లలు వారి సాంప్రదాయ దుస్తుల వేషధారణలో విద్యార్థులు మెరిసారు. విద్యార్థుల ఐక్యత భావన చూస్తే చాలా సంతోషం కలిగిస్తుందని ఆమె వివరించారు. పవిత్ర రంజాన్ మాసం ముస్లిం సోదరీ సోదరీమణుల పండుగ వేడుకలు పురస్కరించుకొని పవిత్ర రంజాన్ మాసం ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సర్వ మతాల సారం ఒక్కటేనని ఉషారాణి అన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగపై విద్యార్థులకు వివరించారు. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటారని చెప్పారు. దైవభక్తి శాంతి,సమైక్యతకు సోదర స్నేహ భావాలు , దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే రంజాన్ పర్వదినం అన్నారు. ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్ధనలు మనుషులలో ప్రేమ సోదర భావం మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాఠశాల ఉపాధ్యాయలు అర్చన, శిరీన్, స్వప్న, శ్యామల, రజియా, ఖాజా, దీపిక, పద్మ, సరిత, శోభ రాణి, ఫారహీన్, స్వాతి, జ్యోతి, మల్లమ్మ, రుక్సానా, రేణుక, ఫజల్, సంతోషి, శ్రీ లలిత, హేమ లత, కల్పనా, ఆమనీ, కవిత, సుజాత, గీత రాణి, ప్రియాంక, కృష్ణ వేణి, సంతోషి, స్వరూప, భాగ్య లక్ష్మి, మహబూబ్, శామీమ్, జభిమున్నిసా, మధుప్రియ, మాధవి, సరిత, పోచమ్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన సీపీఐ(ఎం) బృందం



ఇబ్రహీంపట్నం, మార్చి 29 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి సర్వేనెంబర్ 189, 203లో పేదలకు ఇచ్చినటువంటి 60గజాల ఇంటి స్థలాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి లబ్ధిదారులకు ఇంటిస్థలంలోనే ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఇంటి స్థలాల పోరాట కమిటీ, సీపీఐ(ఎం) బృందం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... 18 ఏళ్లుగా రామోజీ ఫిలింసిటీలో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాల కోసం పోరాటం సాగిస్తున్నామని, మొన్న చలో రామోజీ ఫిలింసిటీ కార్యక్రమం సందర్భంగా ఇంటి స్థలాల వద్దకు లబ్ధిదారులందరూ వెళితే శాంతియుతంగా ఉన్న లబ్ధిదారులపై పోలీసులు అకారణంగా మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చుకెళ్లారని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకులను లబ్ధిదారులను అరెస్టు చేశారని, ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా కూడా ఫలితం లేకుండా పోయిందని, అందుకోసమే లబ్ధిదారులందరూ తమ స్థలాల దగ్గరికి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్న పేదలకి ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్తుందని కానీ ఇంటి స్థలమే లేకుంటే ఇల్లు ఎక్కడ నిర్మించుకోవాలని ప్రశ్నించారు. కాబట్టి లబ్ధిదారులకు కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే వారికి చెందేలా సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని అన్నారు. ఇంటి స్థలాలకు కేటాయించిన స్థలాన్ని రామోజీ యాజమాన్యం వారు కబ్జా చేసి ఉపయోగించుకుంటున్నారని, ఆ స్థలాల్లోకి ఎవరు రాకుండా కందకాలు తీశారని ఉన్నారు. రామోజీ ఆక్రమించిన ప్రభుత్వ రోడ్డును ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లబ్ధిదారుల కేటాయించిన స్థలాల్లోని వారికి ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామేల్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ బుగ్గరాములు, సిహెచ్ జంగయ్య, ఇంటి స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ పి.జగన్, మండల కమిటీ సభ్యులు ఎం.ఆనంద్, ఏ.నరసింహ, మాజీ ఎంపిటిసి బిక్షపతి, ఓ.కృష్ణ, డి.శ్రీనివాస్, సిహెచ్ బాలరాజ్, పంది యాదయ్య, కె జంగయ్య, జి.అశోక్, పి.స్వామి, కట్ట పాండు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వానికి నివేదిక పంపించాం : కలెక్టర్**

రామోజీ ఫిలింసిటీలో ఇంటి స్థలాల విషయం ప్రభుత్వం నివేదిక అడిగిన వెంటనే పంపించాము. తొందరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన జర్నలిజం కోర్స్




ఇబ్రహీంపట్నం, మార్చి 29 ( నగరనిజం ) : జర్నలిజం కోర్సు ద్వారా చాలా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక అన్నారు. ఇబ్రహీంపట్నం కళాశాలలో నిర్వహించిన జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ ముగింపు సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. పాత్రికేయ వృత్తికి సమాజంలో ఎంతో గుర్తింపు ఉందని, సమాజ నిర్మాణంలో వారిది కీలక పాత్రన్నారు. కళాశాలలో నిర్వహిస్తోన్న ఇలాంటి కోర్సులను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కోర్సు సమన్వయకర్త డాక్టర్ సి.వి. పవన్ కుమార్ మాట్లాడుతూ... మీడియా రంగంలో రాణించాలంటే దానిపట్ల అభిరుచి, క్రమశిక్షణ, నిబద్ధత ఉండాలన్నారు. కోర్సులో భాగంగా బోధించిన అంశాలను ఆయన వివరించారు. కళాశాల కామర్స్ అధ్యాపకులు సురేష్ మాట్లాడుతూ.. ఉపాధి అవకాశాలు లభించే విధంగా వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభిస్తామన్నారు. సోషల్ మీడియా అతివేగంగా విస్తరిస్తున్న తరుణంలో జర్నలిస్టులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ డి వెంకటేశ్వరరావు అన్నారు. తదనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రవికుమార్, డాక్టర్ నీలిమ, డాక్టర్ శంకర్, శ్రీ కృష్ణ, ఎం.కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పచ్చళ్ల పంపిణీ





నారాయణపేట, మార్చ్ 29, (నగరనిజం):చైతన్య విద్యా మందిర్ పాఠశాలలో శనివారం ఉగాది ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పండుగ విశిష్టత గురించి పచ్చని విశిష్టత గురించి తెలియపరచి పచ్చడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పచ్చని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కాశయ్య, ఆచార్య మాతాజీలు భారత్, రఘు, రవి, మాతాజీలు, సరిత,దీపిక, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# జాజాపూర్‌లో ఘనంగా ఉగాది వేడుకలు



**నారాయణపేట,మార్చి 29, ( నగర నిజం ):నారాయణపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉగాది వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి పండుగలు ప్రతీకలనీ అన్నారు. ప్రకృతితో ముడిపడివిలువలతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవడం మన గొప్పతనం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక వేషధారణలతో ఎంతో ఆకర్షనీయంగా నిలిచారు. చివరికి పచ్చడి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మధుసూదన్ రావు, మంగళ, నిర్మల, లక్ష్మణ్ శశిరేఖ, శ్రీదేవి, శిరీష, నరసింహ రఘు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.**



# పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి ఘన సన్మానం





నారాయణపేట, మార్చి 29,( నగర నిజం ):నారాయణపేట నియోజకవర్గంలోని కోయిలకొండ మండల కేంద్రం ఎంపీడీఓ ఆఫీస్ లో కోయిలకొండ, అంకిల్ల,రాంపూర్, గ్రామ ప్రజలు నారాయణ పేట్ ఎమ్మెల్యే గారిని సన్మానించడం జరిగింది. ఈ మూడు గ్రామాలకు మూడు సబ్ స్టేషన్ లు మంజూరు చేయడం వల్ల మండలంలో ఉన్న గ్రామాలకు లో వోల్టేజ్ సమస్య తీరుతుంది. కావున ఈ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సన్మానించడం జరిగింది.

# జిల్లా ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు

- పేట ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట, మార్చ్ 29, ( నగర నిజం):ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విశ్వా వాసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ గారు తెలిపారు. తీపి, చేదు, కష్ట, సుఖాలు తెలిసిందే జీవితం అని, ఆ జీవితంలో ఆనందోత్సాహాలు పూయించెందుకు ఉగాది వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంతోషంగా ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎస్పీ కోరారు. ప్రజలంతా సంతోషంగా తమ పండుగలను జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# విద్యార్థులకు ఉగాది పచ్చడి వితరణ



నారాయణపేట,మార్చి 29, ( నగర నిజం):నారాయణపేట పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో శనివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు షడ్రుచులను కలిపి పచ్చడిని తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు నూతన సంవత్సరాది ఆరంభానికి ఉగాది వేడుక పునాది అన్నారు. ఈ ఏడాదికి విశ్వావసు నామ సంవత్సరంగా పిలుస్తామని, తెలుగు సంవత్సరాల్లో ఇది 39వ ఏడాది అని, కలియుగంలో 5,126వ సంవత్సరంగా తెలియజేశారు. సూర్య భగవానుడు ఈ ఏడాదికి అధిపతిగా ఉంటాడన్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు కొత్త ఆలోచనలకు నాంది పలికి, చెడును దూరంగా ఉంచుతూ ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, షమీనా, సౌజన్య, విజయ, అమల, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు-మంత్రి కొండా సురేఖ-



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 29 నగర నిజం :రాష్ట్ర ప్రజానీకం, ఉమ్మడి వరంగల్ వాసులకు తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని సురేఖ పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలు

# శ్రీ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో మండల పూజ

- - శ్రీ అమరలింగేశ్వర స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ పోచమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు
- - ప్రత్యేక మండల పూజలో పాల్గొన్న బొమ్మకు రమేష్, పులకండ్ల జంగారెడ్డి,చింతల శ్రీనివాస్ రెడ్డి





మేడిపల్లి,మార్చ్29(నగరనిజం):బోడుప్పల్ నగర పరిధిలోనిశ్రీవెస్ట్ బాలాజీహిల్స్ కాలనీలోకొలువు తీరినశ్రీఅమరలింగేశ్వరస్వామి,శ్రీఅభయాంజనేయస్వామి,శ్రీ పోచమ్మతల్లిదేవాలయంలోమండలపూజ మహోత్సవంనేత్రపర్వంగాజరిగింది. ఈ సందర్భంగాబోడుప్పల్ నగరపరిధిలోని10వ డివిజన్ శ్రీ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలోని శ్రీ అమరలింగేశ్వర స్వామి,శ్రీఅభయాంజనేయస్వామి,శ్రీపోచమ్మతల్లి విగ్రహప్రతిష్ట జరిగే41రోజులు పూర్తయినసందర్భంగా మండలపూజ మహోత్సవంజరిగింది. మండలపూజ మహోత్సవంలో భాగంగాశనివారం స్వామివారలు,అమ్మవారికిఅభిషేకాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలుదేవాలయ ఆలయ కమిటీ, కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగాజరిపించారు. వేదపండితులవేద మంత్రోచ్చారణ మధ్యనమండల పూజమహోత్సవం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాగ్రామపంచయతీమాజీ వార్డు సభ్యులుబొమ్మక్ రమేష్,విశిష్ట అతిథి పులకండ్ల జంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరంభక్తులకు అన్నప్రసాద వితరణచేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీ అధ్యక్షులుచింతలశ్రీనివాస్ రెడ్డి,దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవేందర్ మిత్తల, దేవాలయ ప్రధాన కార్యదర్శి బట్టు దేవేందర్,కాలనీ ప్రధాన కార్యదర్శి బట్టుచంద్రశేఖర్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులుప్రభాకర్ రెడ్డి,చేవెళ్లశంకర్, చేవెళ్లశ్రీనివాస్,బోడుప్పల్ 10వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ చింతల విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,రేఖ, నవీన్, సంగీత, పెసర దేవేందర్, శివేష్ మిత్తల్,బాలపోచయ్య,అరవింద్ రెడ్డి, సునీత,గీతాంజలి, గీత,శారదాంబ,కృష్ణ కుమారి,వాణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారితీర్థప్రసాదాలను స్వీకరించారు.

# అన్ని శుభాలు జరగాలి...

# పూడూరు మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



- చంగములు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 29 నగర నిజం : పూడూరు మండల ప్రజలందరికీ చంగము ఎస్సై మధుసూదన్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు ఆదివారం నాడు ఉగాది పండుగను వైభవంగా జరుపుకోవాలని మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. విశ్వ వాసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు జరగాలని ఆయన కోరుకున్నారు. షడ్రుచూల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వవాసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు , సిరి సంపదలు ఆనందాలు నిండాలని ఆయన ఆకాంక్షించారు. పూడూరు మండల ప్రజలు సర్వతోముఖి సుభిక్షంగా ఉండాలని, గ్రామ గ్రామాలు కళకళలాడాలని తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలి అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు సాంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని మధుసూదన్ రెడ్డి కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





నారాయణపేట,మార్చ్ 29, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక పిఎసిఎస్ కార్యాలయం వద్ద పౌర సరఫరాల సంస్థ వరిదాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ డా"వాకిటి శ్రీహరి ఆర్డిఓ రాంచందర్ నాయక్ ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వావసు నామ పంచాంగ ఆవిష్కరణ

- పంచాంగాన్ని ఆవిష్కరించిన ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ శ్రీనివాస బంగారయ్య శర్మ



హైదరాబాద్ మార్చి 29 (నగరనిజం న్యూస్ ) బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో విశ్వావసు నామసంవత్సర పంచాంగాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఎల్బీనగర్ లోని సువర్ణ గోశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో సాయంత్రం ఏడు గంటలకు ప్రముఖ ప్రవచన కర్త శ్రీనివాస బంగారయ్య శర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఉపాధ్యక్షులు వేముల వెంకటకిషన్ రావు, ప్రధాన కార్యదర్శి బాల శ్రీనివాస్, రాష్ట్రాల కార్యవర్గ సభ్యురాలు ఉజ్వల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస బంగారయ్య శర్మ నీ పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస బంగారం ఎస్ శర్మ మాట్లాడుతూ సనాతన ధర్మంలో పంచాంగం ప్రాముఖ్యత ఎంతగానో ఉందన్నారు. హిందువులు ఏ పని చేయాలన్న, ఎక్కడికి వెళ్లాలన్నా ముందుగా ముహూర్త బలం చూసుకుని ఆ పనులను చేసుకోవడం అనాది ఆచారంగా వస్తుందన్నారు. మనిషి మనుగడకు పంచాంగం ఒక ముఖ్యమైన సాధనమన్నారు. మనిషి వేసే ప్రతి అడుగుకు పంచాంగం అవసరమని చెప్పారు. ముఖ్యంగా బ్రాహ్మణుడు అనేవారు తప్పనిసరిగా పంచాంగం కలిగి ఉండాలని అప్పుడే ఆయన ఇతరులకు మార్గదర్శనం చేయగలరని చెప్పారు. పంచాంగాన్ని చదవడం కాదు మన పిల్లలకు కూడా చూడడం చదవడం నేర్పించాలని చెప్పారు. "ధర్మో రక్షతి రక్షితః"ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనలను రక్షిస్తుందన్నారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఉభయ రాష్ట్రాల ఉపాధ్యక్షులు వేముల వెంకట కిషన్ రావు మాట్లాడుతూ పంచాంగానికి మనిషి జీవితానికి ముడిపడి ఉందన్నారు. పంచాంగం లేనిదే మన దినచర్య సాగదని చెప్పారు. తి థి వార నక్షత్ర యోగ కరణం. రైతు లకు ఏ కాలం లో పంట లకు అను కూ ల లో పంచాంగం తెలియ చేసి వారికి ఉపయోగ పరుస్తూ లాభం కలిగిస్తుంది. ఉన్నత చదువుల పేరుతో మన పిల్లల్ని మనమే పంచాంగానికి సనాతన ధర్మానికి దూరం చేస్తున్నామని ఆయన ఆవేదన వ్యత పరిచ్చారు. బ్రాహ్మణలు మనం మన ధర్మాన్ని కాపాడినప్పుడే అది మనలను కాపాడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రామన్ పలువురు పాల్గొన్నారు.

# కగార్ పేరుతో జరుగుతున్న హత్యలను వెంటనే ఆపాలి

- సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్.
- నిర్మల్ లో పీఓడబ్ల్యూ(విముక్తి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం.
- పి.సునిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు.







నిర్మల్ మార్చి 29 (నగరనిజం న్యూస్ ) : మార్చి 1 నుండి 30 వరకు రెండు తెలుగు రాష్ట్రాలల్లో మార్చి-8, 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ-విముక్తి) ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కమిటీలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో బాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని టి.ఎన్.జీ.భవన్లో ఘనంగా నిర్వహించారు. బీడి కార్మిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యక్రమంలో సంఘం నాయకురాలు పి.సునిత అధ్యక్షతన 2025, మార్చి-29, శనివారం రోజున జరిగిన కార్యక్రమానికి సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ పాల్గొని ప్రసంగించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతదేశంలో జరుగుతున్న హత్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఆకశంలో సగం, మానవ జాతిలో సగ బాగమైన మహిళలు అన్నిరకాల అసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షతలను నేటికీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత సంవత్సర కాలంగా 300 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను, పిల్లలను, యువకులను పొట్టనపెట్టుకుందని, సుమారు 400 మందికి పైగా మావోయిస్టులను కేంద్ర సైనిక బలగాలు ఎన్ కౌంటర్ పేరుతో హతమార్చారని ఆరోపించారు. గిరిజనుల పాదాల క్రింద ఉన్న అటవి భూములలో అపారమైన సంపదలు ఉన్నాయని, వాటిని బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకొంటున్న ఆదివాసి గిరిజన ప్రజలను మావోయిస్టులుగా ముద్రవేసి, వారిని అడవి నుండి బలవంతంగా గెంటివేసే కుట్రలో బాగంగానే అంతిమ యుద్ధం పేరుతో జరుపుతున్న సామూహిక అత్యచారాలు, హత్యలను తీవ్రంగా ఖండించారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా సంఘటితంగా ఆదివాసుల జీవించే హక్కుకై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలోని మహిళల కట్టు, బొట్టు ఆచారాలతో పాటు ఆట, పాట, పని, చదువు, ఉద్యోగాల విషయాల్లో చులకన చేయబడుతున్నారని తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కన్వీనర్ నకిరేకంటి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిలో బాగంగా మార్కెట్లో సరుకుగా చూసే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాద్ లో నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. యావత్ శ్రామిక మహిళాలోకం పురుషాధిక్యత, కుటుంబ హింసకు వ్యతిరేకంగా హక్కుల సాధన, స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం, సమానవేతనం కోసం పోరాడుతూనే స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ మనువాద పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు.- (ఇఫ్టూ)) రాష్ట్ర అధ్యకుడు ఎన్. సుదాకర్ కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ప్రజావ్యతిరే విధానాల మూలంగా పురుషులతో పాటు స్త్రీలు కూడ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి, కనీస జీవన ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడి, దోపిడీ, పీడన, అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పీఓడబ్ల్యూ-బీడి కార్మిక మహిళా సంఘం సిహెచ్ కళక్క సూచించారు. మణిపూర్, హర్యాన, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర, మధ్య ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో రాజ్యా అణిచివేతలో బాగంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు వర్గపోరాటాలలో బాగస్వామ్యం కావాలని కె. సంజీవ్ విజ్ఞప్తి చేశారు. బీడి కార్మిక హక్కుల పరిరక్షణకు, కరువు భత్యం, బోనస్, పెన్షన్లు, మెరుగైన వేతనాలు, ఉచిత వైద్యం తదితర సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి పిలుపునిచ్చారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులతో పాటు బలమైన విప్లవ శ్రామిక మహిళా పోరాట నిర్మాణానికై కృషి చేయవలసిందిగా పీఓడబ్ల్యూ(విముక్తి)జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ధన్వాడ,మరికల్, తీలేరులో...




నారాయణపేట, మార్చి 29( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలోని తీలేరు గ్రామంలో మాజీ సర్పంచ్ రేవతమ్మ ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ధన్వాడ మండల కేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి, జిల్లా నాయకులు చిట్టెం మాధవరెడ్డి, వై. వెంకట్రామారెడ్డిల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు దన్వాడలో జామా మసీదులో ఇఫ్తార్ విందును అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మరికల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగొంది వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు రామకృష్ణారెడ్డి ఆంజనేయులు, గోవర్ధన్ చిన్నయ్య, రామకృష్ణ, టైసన్ రాఘవేంద్ర. పెంట మీద రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రిషి హైస్కూల్‌లో ఘనంగా ఉగాది సంబరాలు





నారాయణపేట,మార్చి 29, ( నగర నిజం ): పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఉన్న రిషి హై స్కూల్ లో శనివారం ఉగాది సంబరాలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పచ్చడిని విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి హెచ్ఎం సజీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్ల పంపిణీ



ఖమ్మం :మార్చి 29, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలోగల రైతు వేదికలో, చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి, క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జి తంబూరి దయాకర్ రెడ్డి వికలాంగులకు వీల్ చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేతన్ ఫౌండేషన్ ఇన్‌చార్జి ముత్తినేని సురేష్, కొమ్మినేని అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరు భద్రయ్య, కొడాలి గోవిందరావు, ఎం వి ఓ, ఎ.ఓ, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు, బచ్చలకూరి నాగరాజు రాయపూడి నవీన్ కొర్లకుంట నాగేశ్వరరావు కైలాసపు వెంకటేష్ చిట్టెం శెట్టి వెంకటేష్ కైలాస్ వెంకటేశ్వరరావు, మూర మల్లయ్య, జంగం లక్ష్మీనారాయణ మీసా నాగేశ్వరరావు సూర్యపల్లి రవి మారగాని అంజయ్య ఎడవల్లి సైదులు ఎస్ కే సుభాని సొందు ఆరికట్ల గురవయ్య చిట్టూరి అచ్చుతరామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు చేతన్ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు.

# టి.యు.సి.ఐ జిల్లా ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి.టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య పిలుపు



ఖమ్మం : మార్చి 29, ( నగర నిజం బ్యూరో ):టియుసిఐ పాలేరు ఏరియా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం గోసు పుల్లయ్య అధ్యక్షతన శనివారం నేలకొండపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 13న, వైరాలో జరుగు టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభల ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి హక్కులు సాధించుకుంటే కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేస్తూ పని గంటల దినాలను పెంచుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వాటిని కార్పోరేటర్లకి బహుళజాతి సంస్థలకి అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికులను బానిసలుగా మార్చే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మారుస్తున్నారు. దీనివలన కార్మిక వర్గం అత్యంత ప్రమాదకరమైనటువంటి ప్రమాదకరమైన పరిస్థితిలు ఎదుర్కోబోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్లను చేస్తూ టియుసిఐ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పోరాడుతుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక చట్టాలు సవరణ ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా కార్మికుల పక్షపాతిగా నిరంతరంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అంగన్వాడి హమాలీ భవన నిర్మాణ రంగం మిషన్ భగీరథ మోటార్ సింగరేణి గ్రామపంచాయతీ తదితర కార్మిక వర్గం కోసం నిరంతరం టి యు సి ఐ పోరాడుతుంది ఈ మహాసభలు కార్మిక వర్గానికి పోరాట స్ఫూర్తినిస్తుందని ఈ మహాసభలను జయప్రదం చేయటం కోసం కార్మిక కార్మిక వర్గం అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ పాలేర్ ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు నాయకులు శీలం లెనిన్ ఎడ్లపల్లి ఉపేందర్ గొడుగు విజయ్ కత్తులబిక్షం. తదితరులు పాల్గొన్నారు.

# గోర్ బోలీ బంజారా బాషను రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్ లో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో తీర్మాన ఆమోదం తెలపాలి



ఖమ్మం : మార్చి 29, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : గోర్ బోలీ (బంజారా బాష) ని రాజ్యాగంలోని 8 వ షేడ్యూల్ లో చేర్చాలని ఏ ఐ బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సపవత్ రాములు నాయక్ కృషి తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ లో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి కి స్థానిక మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యే లకు బంజారా ఎమ్మెల్యే లకు ధన్యవాదములు తెలిపిన ఏఐబిఎస్ఎస్ అల్ ఇండియా బంజారా సేవ సంగ్ జిల్లా అధ్యక్షులు ధరవత్ రామ్మూర్తి నాయక్ . దేశం లో 15 కోట్ల పైగా బంజారా భాష మాట్లాడే వాళ్ళు ఉండటంతో దీనిని రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లో చేర్చుడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో తీర్మానం పెట్టి బంజారా గోర్ బోలిని అధికార భాషగా అమలు చెయ్యాలి అని తీర్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జర్పలా భీముడు నాయక్ , సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ , తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ ఏ ఐ బి ఎస్ఎస్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర అశోక్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ ఇంచార్జి బానోత్ రంజిత్ నాయక్ పాలేరు అధ్యక్షులు తేజవత్ పంతులు నాయక్ లకావత్ నగేష్ నాయక్ బానోత్ బాబు నాయక్ లు పాల్గొన్నారు .

## మెదక్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన

# మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి)మార్చి 29. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం ( శ్రీ విశ్వవసు నామ సంవత్సరం) సందర్భంగా మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో అందరికీ శుభమే జరగాలని ఆకాంక్షించారు. ఈ పండుగను ఆనందంగాను, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతోను, అష్టైశ్వర్యాలతోను తులతూగాలని అభిలాషించారు.

# వికారాబాద్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు వికారాబాద్ మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 29 నగరనిజం : వికారాబాద్ జిల్లా ప్రజలందరికీ వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ ప్రజలు ఆదివారం నాడు ఉగాది పండుగను వైభవంగా జరుపుకోవాలని శివచంద్ర ఆకాంక్షించారు. విశ్వ వాసు నామ సంవత్సరంలో జిల్లా ప్రజలకు అన్ని శుభాలు జరగాలని ఆయన కోరుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వవాసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు , సిరి సంపదలు ఆనందాలు నిండాలని శివచంద్ర ఆకాంక్షించారు. జిల్లా పట్టణ గ్రామీణ ప్రజలు సర్వతో ముఖి సుభిక్షంగా ఉండాలని, జిల్లాలోని పట్టణలు గ్రామాలు కళకళలాడాలని తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలి అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు సాంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని శివచంద్ర ఆకాంక్షించారు. తెలుగు నూతన సంవత్సరంలో జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రజలు అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలని జీవితంలో ఎదురైన కష్టాలను ఎదురుకొని ధైర్యంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఉగాది పచ్చడిలో లాగే తీపి, పులుపు, చేదు, వగరులాగా, జీవితం సమ్మిళితమైందని.. కష్టాలు వచ్చాయని కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే మార్గం ఖచ్చితంగా ఉండే ఉంటుందని దానిని అన్వేషించి ముందుకు సాగాలని జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శివచంద్ర కోరారు.

# ప్రభుత్వ ఇఫ్తార్ విందులో ఉర్దూకు స్థానం ఎక్కడ

- పురపాలక ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం ఎందుకు లేదు
- ఇఫ్తార్ పార్టీలో కానరాని కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మైనారిటీ డిపార్ట్మెంట్ అధికారి, ఆర్డీఓ
- ఇదేనా రెండు కల్ల సిద్ధాంతం
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొయిజ్




సిద్దిపేట జిల్లా, మార్చి, 29,(నగరనిజం): జిల్లా కేంద్రంలోనిపూర్తి సెక్యూలర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం లో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం లకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో ఎక్కడ కూడా ఉర్దూ భాష కనిపించలేదని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ మొయిజ్ మండిపడ్డారు. శనివారం అయన సిద్దిపేట లో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత కెసిఆర్ ఉర్దూ ను రెండవ అధికారిక భాష గా ప్రకటించారు, కానీ ప్రభుత్వం పరంగా నిర్వహించిన అధికారిక కార్యక్రమం లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో ఉర్దూ భాష ను చిన్న చూపు చూడటం సమంజసం కాదని తెలిపారు, ఇట్టి అధికారిక కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మైనారిటీ ఆఫీసర్, మరియు ఆర్డీఓ లు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. ఇఫ్తార్ పార్టీ అనేది ప్రభుత్వం పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లాగా నిర్వహించడం జరిగిందన్నారు,ఎదో కంటి తుడుపు చర్యగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్టున్నారని ఏద్దేవా చేశారు. ముస్లిం సమాజం అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్న చూపని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సిద్దిపేట పురపాలికలో ప్రజా ప్రతినిధులకు ఇఫ్తార్ విందుకు ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అంటే అంత చులకన అన్నారు. అందరిని సమానంగా చూస్తామన్నా సీఎం రేవంత్ రెడ్డి మాటలకు స్థానిక నాయకులు ఖాతర్ చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ద్వారా రంజాన్ ఇఫ్తార్ విందు కు వచ్చిన నిధులను కాంగ్రెస్ పార్టీ కేవలం మైనారిటీ ల ఓట్ల రాజకీయల కోసమే వాడుకుంటుందన్నారు, స్థానిక ప్రజా ప్రతినిధిలకు సమాచారం ఇవ్వకుండా ఇఫ్తార్ విందు లు ఏర్పాటు చేయడం... ఎలాంటి పదవులు లేకున్నా వారిని అతిథులుగా పిలవడం కాంగ్రెస్ ప్రభుత్వానీకె చెల్లిందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆదాబ్ మొయిజ్, అహ్మద్,షౌకత్, గోరేమియా,కలీం,జాకిర్, గౌస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ శ్రీ విశ్వా వసునామ సంవత్సర శుభాకాంక్షలు

- గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు రిప్పల స్వామి



కుకునూరు పల్లి మండలం, మార్చి ,29,(నగర నిజం): గజ్వేల్ నియోజకవర్గం ప్రజలందరికీ ముందుగా రిప్పల స్వామి గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ,తిథి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని,కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి,చేదు కలిసిందే జీవితమని,కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని,ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.


# జూనియర్ రామలింగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



దుబ్బాక నియోజకవర్గం, మార్చి, 29,(నగర నిజం): స్వర్గీయ దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి మనువడు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి కుమారుడు సోలిపేట రాముకి(రామలింగారెడ్డి) జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో తాత లాగా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆ భగవంతున్ని కోరారు. అంతేకాకుండా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని కోరుకోవడం జరిగింది.

# ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు

- ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



ములుగు మండలం, మార్చి, 29,(నగర నిజం): గజ్వేల్ నియోజకవర్గం ప్రజలందరికీ ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ,తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు.కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని,కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి,చేదు కలిసిందే జీవితమని,కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు.కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని,ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# రైతులకు ప్రయోజన కరంగా సహకార సంఘాలు

- పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 29::రైతు సేవా సహకార సంఘాలు రైతులకు ప్రయోజనకరంగా ఉంటాయని వికారాబాద్ జిల్లా పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి సభ్యులు రైతుల సమక్షంలోతీర్మానించారు. రైతులు రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మరొకవైపు పాలకవర్గాన్ని ఆరు నెలలపాటు పొడిగించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్సిఎస్ ఈ ఓ మురళీధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గోల్కొండ వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- బైక్ అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో ప్రమాదం
- మృతుడు చిన్న గోల్కొండకు చెందిన లాలుగాని యాదయ్య గా గుర్తించిన పోలీసులు





రాజేంద్రనగర్, మార్చి 29(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఇంటి నుండి డ్యూటీ కి బయలుదేరిన వ్యక్తి బైక్ అదుపుతప్పి కరెంటు స్తంభానికి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడు చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన లాలుగాని యాదయ్య గా పోలీసులు గుర్తించారు. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన మృతుడు లాలుగానీ యాదయ్య (40) బైక్ పై డ్యూటీకని బైక్ పై ఘాన్సీమియా గూడ గ్రామానికి బయలుదేరాడు. అయితే పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 15 వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో యాదయ్య తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు యాదయ్య కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# బైక్‌పై నుండి జారిపడి వ్యక్తి మృతి

- మృతుడు మహమ్మద్ అజ్గర్ అలీ గా గుర్తించిన పోలీసులు
- శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద ఘటన



రాజేంద్రనగర్, మార్చి 29(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని తొండపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. బైక్ పై నుండి జారి కింద పడడంతో తలకు బలమైన గాయం తగిలి మృతి చెందినట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ రూరల్ సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.... రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి పరిధి లోని ముస్తఫా నగర్ ఓవైసీ హిల్స్ కాలనీకి చెందిన మహమ్మద్ అజ్గర్ అలీ (55) మార్చ్ 19వ తేదీన ఏదో పనిమీద తన పల్సర్ బైక్ పై శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి వెళ్ళాడు. ఈ మేరకు పని ముగించుకొని బైక్ పై ఇంటికి బయలుదేరగా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న మహమ్మద్ అజ్గర్ అలీ బైక్ పై నుండి కింద పడడంతో తలకు బలమైన గాయం అయింది. దీంతో స్థానిక పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం వెంటనే ఉస్మాని ఆసుపత్రికి తరలించారు. అయితే ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహమ్మద్ అజ్గర్ అలీ శనివారం నాడు మృతి చెందినట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. బైక్ అదుపుతప్పి పల్టీ కొట్టడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు సీఐ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

# రైతుల సహకారంతో పిఎసిఎస్‌ల అభివృద్ధి

- తట్టేపల్లి పిఎసిఎస్‌చైర్మన్ లక్ష్మారెడ్డి




నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 29:రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తట్టేపల్లి అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా తట్టేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహా జన సభ సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సహకార సంఘం అభివృద్ధికి సభ్యులు, రైతులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవన ఆధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పిఎసిఎస్ లదే ముఖ్యపాత్ర అని అన్నారు. రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంతకుముందు ఆరు నెలల పాటు పాలకవర్గాన్ని పొడిగించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అంజయ్య, సీఈఓ రాజమౌళి, పాలకవర్గ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామసేన ఆధ్వర్యంలో నేడు ఉగాది పచ్చడి పంపిణీ - శ్రీరామ్ సిద్దు ముదిరాజ్

- శంషాబాద్ బస్టాండ్ విజయ గణపతి ఆలయం వద్ద పచ్చడి పంపిణీకి ఏర్పాట్లు
- శంషాబాద్ వైఎన్ఆర్ గార్డెన్ ఎదురుగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో 101వ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు





రాజేంద్రనగర్, మార్చి 29(నగరనిజం ప్రతినిధి):ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు శ్రీరామసేన ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఉగాది పచ్చడి పంపిణీ చేయనున్నట్లు శ్రీరామసేన నాయకుడు శ్రీరామ్ సిద్దు ముదిరాజ్ ప్రకటించారు. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విజయ గణపతి ఆలయం వద్ద ఈ మేరకు పచ్చడి పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వైఎన్ఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం రాత్రి 101వ వారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరామ్ సేన నేత శ్రీరామ్ సిద్దు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీరామ్ సిద్దు ముదిరాజ్... ప్రతి ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామసేన ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఉగాది పచ్చడి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామసేన ఆధ్వర్యంలో 200 లీటర్ల ఉగాది పచ్చడిని ప్రజలకు పంపిణీ చేయనున్న ఆయన వెల్లడించారు. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విజయ గణపతి ఆలయం వద్ద ఈ మేరకు ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సిద్ధూ ముదిరాజ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో శ్రీరామ్ సేన కు చెందిన వారంతా ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు గడిచిన 101 వారాలుగా చిన్నారులు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో పాల్గొంటూ ఉండడం పట్ల సిద్దు ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల్లో భక్తి భావన ఉట్టిపడుతోందని చెప్పారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 29:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షలను విరమింప చేసిన పట్నం మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం, పండగ పవిత్రమైందని అన్నారు.ఈ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందులలో అన్నివర్గాల ఆత్మీయ కలయిక, మతసామరస్యతను చాటుతుందన్నారు.ఏ పండుగల సారమైన శాంతి సౌభ్రత్వమే అన్నారు. అందరు కలిసి మెలసి సోదర భావంతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ముస్లిం ఆడపడుచులకు రంజాన్ కిట్ ను అందజేశారు. హిందు ముస్లిం సోదరులకు ముందస్తుగా ఉగాది మరియు రంజాన్ పండగ శు భాకాంక్షలు తెలిపారు. ఇట్టి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో షరీఫ్ ఖాన్, యూసఫ్ ఖాన్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ అత్తర్, మాస్కటి అలీ అబ్దుల్ రావుఫ్, ముస్తఫా పటేల్, నయీమ్ అప్పు, అడ్వకేట్ ఫరీద్, సాజిద్ భాయ్, షరీఫ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్,సీనియర్ నాయకులు రాష్ట్ర టీపీపీసీ ప్రచార సమన్వయ కర్త కరణం పురుషోత్తం రావు, గడ్డలి పరిమళ రవీందర్, బీదర్ రాజశేఖర్, అబ్దుల్ ఖవి, బిర్కెట్ రఘు, శివానంద్ మడపతి, భగవాన్, సిద్ధూ అయ్యా, సంకేత్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మెదక్ బ్యూరో:నగర నిజం: సంగారెడ్డి జిల్లా.: జిల్లా ప్రజలకు విశ్వవసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉగాది జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగు తేవాలన్నారు. ఉగాది పచ్చడి మాదిరి జీవితంలో చేదు, వగరు, తీయదానం కలగలిపి ఉంటుందన్నారు. ఈ విశ్వ వసు నామ సంవత్సరంలో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకాంక్షించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సైనికులు దేశం కోసం సేవ చేస్తే పారిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం కృషి

- మున్సిపల్ సిబ్బందికి ఉగాది పర్వదిన సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ ఇవ్వడం గర్వనీయం
- వారి సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానోత్సవము చేసిన తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం
- కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు వాటర్ బాటిల్ పంపిణీ.
- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి






తూప్రాన్, మార్చి, 29.నగరనిజం ప్రతినిధి. సైనికులు దేశం కోసం సేవ చేస్తే పారిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం తూప్రాన్ మున్సిపల్ సిబ్బందికి ఉగాది పర్వదిన సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ లు తన చేతుల మీదుగా ఇవ్వడం గర్వించదగినదని వారి సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానోత్సవము చేయడం తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం అని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పట్టణాల్లో, పల్లెల్లో వీధులు శుభ్రంగా ఉండడానికి కారణం కేవలం పారిశుధ్య కార్మికులు మాత్రమే అని అలాంటి వారికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు. ప్రతి పారిశుధ్య కార్మికునికి స్టీల్ వాటర్ బాటిల్ ను తన వంతుగా ఉచితంగా అందిస్తానని పేర్కొంటూ అప్పటికప్పుడే ఒక మూడు నాణ్యమైన మిల్టన్ కంపెనీకి చెందిన స్టీల్ వాటర్ బాటిల్లను అందజేశారు. మిగతా వారికి ఇవ్వడానికి మున్సిపల్ కమిషనర్ కు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణ లో పారిశుధ్య కార్మికులు పడుతున్న పాట్లు కృషి అభినందనీయమని ప్రతి పనికి ముందుండి సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం అని పేర్కొంటూ అలాంటి వారికి తూప్రాన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా సన్మాన పత్రం బహుకరించడం అందరూ మరింత బాధ్యతగా వ్యవహరించి ఉత్తమ సేవలు అందిస్తారని తెలిపారు.కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ,శివ గౌడ్ ఆధ్వర్యంలో పండ్లు వాటర్ బాటిల్ పంపిణీ. తూప్రాన్ ప్రెస్ క్లబ్ నాయకులు వార్తల సేకరణలో ఎంతో బిజీగా ఉన్నా ఇంత మంచి కార్యక్రమానికి ఆర్గనైజ్ చేసి పారిశుధ్య కార్మికుల సేవలు గుర్తించి చిరకాలం నిలిచే సర్టిఫికెట్ అందజేయడం వారి పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మండుటెండలో సైతం నిలిచి ప్రజలకోసం అహర్నిశలు చేస్తున్న కృషి సేవా అభినందనీయమని వారి సేవలను శ్లాఘించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, భాస్కర్ గౌడ్ లు ఒకరోజు ముందు వారి ధృడ సంకల్పంతో ముందుకు వచ్చి అమలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి జీ. భాస్కర్ గౌడ్, ముఖ్య సలహాదారు సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ లయన్ డాక్టర్ జానకిరామ్, సీనియర్ జర్నలిస్ట్ లు ఆర్.శివశంకర్ గౌడ్, పి.ఆంజనేయులు గౌడ్, పి.నగేష్ గుప్త, ఎస్.సందీప్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, సర్గల స్వామి, జయపాల్ రాథోడ్, మచ్చ యాదగిరి, బాలసాయి హరిప్రసాద్, భూషణం చారి, కోవూరు శ్రీనివాస్ గుప్త లు పాల్గొనగా కార్యక్రమానికి అన్ని తానై నడిపించిన సీనియర్ జర్నలిస్ట్ కడిమే మోజెస్ తోపాటు మున్సిపల్ మేనేజర్ ఏ.రఘువరన్, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు



మెదక్ బ్యూరో/ నగర నిజం: తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని... శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా..జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడి లా షడ్రుచులు నిండి ఉండాలని,ప్రజలందరూ.. తమ కుటుంబ సభ్యులతో పండుగ ను ఆనందం గా జరుపుకోవాలని... జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# విజయ డైరీ పార్లర్లను ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి



మెదక్ బ్యూరో/ నగర నిజం సంగారెడ్డి జిల్లా.తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ వారి విజయ డైరీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మరియు రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ గోపల్ సింగ్ పాల్గొన్నారు.మహిళా శక్తి ఆధ్వర్యంలో విజయ డైరీ బైపాస్ రోడ్ నందు గల జిల్లా మహిళా సమైఖ్య భవన సముదాయం లో విజయ డైరీ పార్లర్ ను, మరియు ప్రభుత్వ వైద్య కళాశాల నందు విజయ డైరీ పార్లర్ ను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయ డైరీ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా పట్టణంలోని అన్ని ప్రధాన కూడలిలో విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.విజయ ఉత్పత్తులు నాణ్యమైనవి అని ప్రజలు అందరు విజయ పాలు మరియు పాల పదర్థాలను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలల్లో విజయ పార్లర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తద్వారా యువతకు ఉపాధి కల్పించే ఏర్పా ట్లు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రదేశాలలో విజయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచే క్రమంలో హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాలకు వాహనాలు ఏర్పాటు చేసి విజయ పాలు మరియు పాల ఉత్పత్తులు సరఫరా చేస్తామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు.దీని ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విజయ పాలు లభ్యం అవుతున్నాయని, ప్రజలందరు " విజయ తెలంగాణ" ఉత్పత్తులనే వాడాలని కోరారు.జిల్లాలో విజయ పాల విక్రయాలు పెంచుకొనుటకు మరిన్ని విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేస్తామని, విజయ ఉత్పత్తులు అందరికి అందుబాటులో ఉంచుటకు చేర్యాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, జనరల్ మేనేజర్ మధుసూధన్ రావ్, విజయ డైరీ ఉద్యోగులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించాలి : వంగేటి లక్ష్మారెడ్డి



